# యెరూషలేము సభ

## (The Jerusalem Meeting)

**అపొ. కార్య. 15 అధ్యాయము.**

**మొదటి మెట్టు: సువార్తలు మరియు పత్రికల మధ్య అపొస్తలుల కార్యములు చదువు సూత్రము అపొస్తలుల కార్యములు 15వ అధ్యాయపు సంగతులకు అన్వయించబడినది.**

లూకా, లూకా సువార్తను వ్రాసి, అదే సాధారణ పాత్రదారులతో అపొస్తలుల కార్యములు ప్రారంభించి కొనసాగించినాడు.

ఈ అధ్యయనములో ప్రధాన అంశమును గూర్చి అతని సువార్తలో లూకా ఏమి తెలియజేసినాడో దానిని మనము మొదట గుర్తు చేసికొందుము.

అంశము: **"మనుష్యులలో కడమ వారును.. ప్రభువును వెదుకునట్లు,"** 15:16. మరో విధముగా అన్యులు, యూదులు ప్రభువును వెదుకుదురు.

క్రిందివ్వబడినవి లూకా సువార్తలో తెలియజేయబడిన యేసు చేసిన కొన్ని ప్రకటనలు కొన్ని ప్రత్యక్షముగా అన్యులను గూర్చి చెప్పగా కొన్ని సూచించబడినవి.

1. యేసుకు 8 రోజులు వయస్సు ఉన్నప్పుడు యోసేపు మరియలు ఆయనకు సున్నతి చేయించినారు లూకా 2:21. యోహాను 7:22,23 చూడండి. భక్తి పరుడు నీతిమంతుడైన సీమోను పరిశుద్ధాత్మ ద్వారా కదలింపబడి యేసును తన చేతులలోనికి తీసుకొని "అన్యజనులకు నిన్ను బయలు పరచుటకు వెలుగుగాను నీ ప్రజలైన ఇశ్రాయేలుకు మహిమగాను." (లూకా 2:32). యేసు ఉంటాడని యోషయా చెప్పిన మాటను తెలిపినాడు.
2. "ప్రభువా, రక్షణ పొందువారు కొద్దిమందేనా?" అని ఎవరో యేసును అడిగినారు లూకా 13:23. తన యూదా శ్రోతలకు తీర్పు దృశ్యమును గూర్చి కొన్ని మాటలు చెప్పిన తరువాత, యేసు ఇలా చెప్పినాడు. "అబ్రాహాము, ఇస్సాకు, యాకోబు లును సకల ప్రవక్తలును దేవుని రాజ్యంలో ఉండుటయు, మీరు వెలుపలికి త్రోయ బడుటయు, మీరు చూచునప్పుడు మీరు ఏడ్చుచు పండ్లుకొరుకుదురు. మరియు జనులు తూర్పు నుండియు పడమరనుండియు ఉత్తరము నుండియు దక్షిణము నుండియు వచ్చి, దేవుని రాజ్యమందు కూర్చుందురు" లూకా 13:28,29.
3. యెరూషలేములో పరిసయ్యులలో ముఖ్యుడైన ఒకని ఇంట మాట్లాడుతూ, "దేవుని రాజ్యంలో భోజనము చేయువాడు ధన్యుడని (ఒకడు) ఆయనతో చెప్పగా," యేసు దానికి బదులుగా ఒక ఉపమానము చెప్పెను. లూకా 14:15

   యేసు యొక్క ఉపమానము ఒక ప్రత్యేక గుంపునకు విందు సిద్ధపరచిన వ్యక్తిని గూర్చినది. (యేసు ఎవనితో మాట్లాడుచున్నాడో వారు బహుశా ఇశ్రా యేలీయులకు ప్రాతినిధ్యం వహిస్తూ ఉన్నారు). ఈ గుంపు విందుకు వచ్చుటకు అనేక సాకులు చెప్పినప్పుడు ఆ వ్యక్తి "బీదలను అంగవిహీనులను కుంటివారిని గ్రుడ్డివారిని" ఆహ్వానించినాడు. అక్కడింకను అనేకులకు చోటున్నది.

   గొప్ప విందు చేసిన వ్యక్తి ఆహ్వానించిన చివరి గుంపు అన్యులను సూచిస్తుండ వచ్చును. లూకా 14:15-24
4. దేవాలయములో బోధించుచున్నప్పుడు, దేవుని కొరకు ఫలములను ఫలించని యూదులను హెచ్చరించుటకు యేసు ద్రాక్షతోటను గూర్చిన ఉపమానమును ఉపయోగించినాడు. "కాబట్టి, ఆ ద్రాక్షతోట యజమానుడు వారికేమి చేయు ను? అతడు వచ్చి ఆ కాపులను సంహరించి తన ద్రాక్షతోటను ఇతరులకు ఇచ్చును." 20: 15,16 అని యేసు వారికి చెప్పెను. దేవుడు దానిని ప్రభువు సంఘమునకు ఇచ్చియున్నాడు. ఇప్పుడు బంతి మనప్రక్కన ఉన్నది. మనము ఫలములను ఫలించవలెను లేదా దేవుని రాజ్యములో మన సంబంధమును పోగొట్టుకొని శ్రమననుభవింపవలసి వచ్చును.

**రెండవ మెట్టు:**

సూత్రము ఏమిటంటే, లూకా సువార్తలో అన్యులకు వెలుగుగా యేసుక్రీస్తు పంపబడి నాడని మనము అర్థము చేసుకొనిన తరువాత, మనమిప్పుడు, యేసు రాజైన తరువాత అపొస్తలుల కార్యముల వృత్తాంతములలోని వారికి ఆయన ఎలా వెలుగయ్యాడో చూడవచ్చును.

అపొ. కార్య. 9:32-12:24లో మన అధ్యయనమును దయచేసి మరల చూడండి. "అన్యజను లకును దేవుడు జీవార్థమైన మారుమనస్సును దయచేసియున్నాడు. అపొ. కార్య. 11:18

పై విషయాలు మనస్సునందుంచుకొని ఇప్పుడు మనము అపొస్తలుల కార్యములు పదిహేనవ అధ్యాయము చదువుటకు సిద్ధపడుదము.

**మొదటి దృశ్యము:** 15:1-4. యెరూషలేము సంఘము నుండి యూదులు బయటకు వెళ్ళి, అంతియొకయ సంఘమును కలతపెట్టినారు.

1. "మీరు మోషే నియమించిన ఆచారము చొప్పున సున్నతి పొందినేతే గాని రక్షణ పొందలేరని సహోదరులకు బోధించిరి." 1వ.

2. అపొస్తలులను, పెద్దలను కలిసి దీని గురించి చర్చించుటకు సంఘము కొంత మంది ఇతర విశ్వాసులతో కలిపి పౌలును బర్నబాను యెరూషలేము వెళ్ళు టకు నియమించిరి.

**రెండవ దృశ్యము: 15:5-21. యెరూషలేములో సభ.**

గమనిక: ఈ సమయానికి సంఘ ప్రభుత్వము, ప్రతి సంఘములో నియమింపబడిన పెద్దలతో కలిపి "అపొస్తలుల పరిచర్య" శక్తివంతమైన కార్యాలయముగా పని చేస్తుంది. అపొ. కార్య. 11:30 చూడండి.

1. కొందరు పరిసయ్యులు సంఘములోనికి ప్రవేశించినారు, అయినప్పటికి, వారింకా "పాత తిత్తులనే" పట్టుకొనియున్నారు. పురుషులందరూ సున్నతి పొందాలని మొ॥వి వారు కోరుకొంటున్నారు.
2. పేతురు ప్రసంగము. 7:1-11
   ఎ. అన్యులకు పరిశుద్ధాత్మను అనుగ్రహించుట ద్వారా దేవుడు వారిని అంగీక రించినట్లు చూపించినాడు.
   బి. విశ్వాసము ద్వారా దేవుడు వారి హృదయములను పవిత్రపరచి, ప్రభువైన యేసునందలి కృపచేత వారిని రక్షించెను.
   సి. దేవుని శోధించుట ఆపమని పేతురు పరిసయ్యులను హెచ్చరించెను
3. పౌలు బర్నబాలు తమ మొదటి సువార్త ప్రయాణములో అన్యులు మార్పుచెందిన అనుభవాలను అంతియొకయలోని వారికి వివరించెను. 12వ.
4. పెద్దయైన యాకోబు మాట్లాడినాడు: 13-21 (అపొ. కార్య. 21:18; 1 కొరింథీ. 15:7; గలతీ. 1:19; 2:9; మత్తయి 13:55; యాకోబు 1:1 చూడుము).
   ఎ. అన్యులను అంగీకరించుటను గూర్చి పేతురుతో ప్రవక్తలు ఏకీభవించారని యాకోబు చెప్పినాడు.
   బి. "కాబట్టి, అన్యజనులలోనుండి దేవుని వైపు తిరుగుచున్న వారిని మనము కష్టపెట్టక... వారికి పత్రిక వ్రాసి పంపవలెనని నా అభిప్రాయము" 19, 20 వచనములు. ప్రత్యేకముగా అంతియొకయ సంఘమునకు సాధారణముగా అన్ని సంఘములకు పత్రికలు వ్రాసి పంపవలెనని యాకోబు చెప్పినాడు. 15:23; 16:4 చూడండి.

**మూడవ దృశ్యము:**15:22-29. "అపొస్తలులు, పెద్దలు, సంఘమంత" ముగింపు నిర్ణయము తీసుకున్నారు.

1. పత్రికలోని సంగతులు తెలియజేయుటకు బర్నబాతోపాటు యూదాను సీలను అంతియొకయ సంఘమునకు పంపిరి.
2. పత్రిక: అపొ. కార్య. 15:23-29 చూడండి.

**నాలుగవ దృశ్యము: 15:30-41.** పత్రిక చూచి అంతియొకయలోని సంఘము చాలా సంతోషించినది. యూదా, సీలలు ప్రవక్తలైయుండి, వారు యెరూషలేమునకు తిరిగి వెళ్ళుటకు ముందు అక్కడ కొంత కాలముండి సంఘమును బలపరచిరి. చివరగా, పౌలు బర్నబాలు తాము యేసుతోపాటు సహనిర్మించిన సంఘములను తిరిగి దర్శించ వలెనని నిర్ణయించుకొనినారు. యోహాను మార్కును గూర్చి కొంత వివాదము జరిగిన తరువాత వారు రెండు జట్లుగా విడిపోయారు. యోహాను మార్కు, బర్నబా ఓడపై కుప్రకు వెళ్ళిరి. పౌలు సీలలు చిన్న ఆసియాలో దేవుని వాక్యం విత్తుట ద్వారా యేసుతో సహనిర్మితమైన సంఘములను దర్శించిరి. వారు తరువాత యేసుక్రీస్తు సువార్తతో ఐరోపాలో ప్రవేశించినారు.

**సూత్రము యొక్క మూడవ మెట్టు:** పత్రికలు చదువుట ద్వారా ఈ అధ్యాయములో చర్చించిన సంగతుల యొక్క వివరాలను నేర్చుకొందాము.

**మొదటిది:** సున్నతి మొదట ఎక్కడ పరిచయము చేయబడినదో మరియు అదేమి సూచిస్తుందో మొదట మనమర్థము చేసుకొనవలెను. రోమా 4:1-25 చదవండి.

ఎ. "అబ్రాహాము దేవుని నమ్మెను, అది అతనికి నీతిగా ఎంచబడెను."

బి. "ఈ ధన్యవచనము సున్నతిగలవారిని గూర్చి చెప్పబడినదా సున్నతిలేని వారిని గూర్చి కూడ చెప్పబడినదా? అబ్రాహాము యొక్క విశ్వాసమతనికి నీతి అని యెంచబ డెననుచున్నాముగదా? మంచిది; అది ఏ స్థితియందు ఎంచబడెను? సున్నతి కలిగి యుండినప్పుడా సున్నతి లేనప్పుడా? సున్నతి కలిగియుండినప్పుడు కాదు సున్నతి లేనప్పుడే." 9, 10వ.

సి. "మరియు సున్నతి లేనివారైనను, నమ్మిన వారికందరికి అతడు తండ్రియగుట వలన వారికి నీతి ఆరోపించుటకై అతడు సున్నతి పొందకమునుపు,తనకు కలిగిన విశ్వాసము వలననైన నీతికి ముద్రగా సున్నతి అను గురుతుపొందెను. 11వ.

డి. ముగింపు: దేవునితో సమాధానము కలిగిఉండుటకు మనకవసరమైన దీవెన "విశ్వాసము ద్వారా నీతిమంతులుగా తీర్చబడుట." రోమా 3:21-26

అపొస్తలుల కార్యములు పదిహేనులో దేవునితో సమాధానము కలిగియుండు టెట్లు అను సంగతి చర్చించబడినది. సున్నతి ద్వారా దీవెన రాలేదుగాని యేసు సిలువ మరణమునందలి విశ్వాసము ద్వారా వచ్చినది. 25వ.

ఇ. "దేవుడు యూదులకు మాత్రమే దేవుడా? అన్యజనులకు దేవుడు కాడా? అవును అన్యజనులకును దేవుడే. దేవుడు ఒకడే గనుక ఆయన సున్నతి గలవారిని విశ్వాసమూలము గాను, సున్నతి లేనివారిని విశ్వాసముద్వారాను నీతిమంతు లనుగా తీర్చును." రోమా 3:29, 30. 1 కొరింథీ. 7:19; గలతీ. 5:6 చూడండి.

రెండవది: "సున్నతి" అను మాట.

ఎ. అపొస్తలుడైన పౌలు, క్రైస్తవుల నూతన జన్మ యొక్క వివరణగా భౌతిక సున్నతిని 'ఛేదన" అను ఉద్దేశ్యముతో వాడినాడు. కొలొస్స. 2:11-15 చూడండి.

బి. సౌలు అబ్రాహాము కాలమునుండి దేవుని ప్రజలను గుర్తించుటకు "సున్నతి" అను మాట వాడినాడు. క్రైస్తవులను గుర్తించుటకు అది వాడబడినది. "ఎందుకనగా శరీరమును ఆస్పదము చేసుకొనక దేవుని యొక్క ఆత్మవలన ఆరాధించుచు, క్రీస్తు యేసునందు అతిశయపడుచున్న మనమే సున్నతి ఆచరించువారము." ఫిలిప్పీ. 3:3

సి. మనకు వరముగా ఇవ్వబడి మనతో సహవసించు పరిశుద్ధాత్మ నేడు దేవుని ప్రజలకు ఆయన ముద్రయైయున్నాడు. "మీతో కూడ క్రీస్తునందు నిలిచి యుండునట్లుగా మిమ్మును స్థిరపరచి అభిషేకించినవాడు దేవుడే. ఆయన మనకు ముద్రవేసి మన హృదయములలో మనకు ఆత్మఅను సంచకరువును అను గ్రహించియున్నాడు." 2 కొరింథీ. 1:21, 22

డి. యూదులు అన్యులు ఇరువురుకి అబ్రాహాము సంతానము ద్వారా, విశ్వాసము ద్వారా నీతిమంతులుగా తీర్చబడుట మరియు పరిశుద్ధాత్మ సహవాసము అను వాగ్దానములు చేయబడినవి. గలతీ. 3:8, 14

## చర్చ కొరకైన ప్రశ్నలు

ఎ. మొదటి వరుసలో "అన్యుల కొరకు విశ్వాస ద్వారమును తెరచుట"కు దేవుని ప్రణాళికను గూర్చి లూకా సువార్త యొక్క అధ్యయనం నుండి మనము కొన్ని విషయములు నేర్చుకొనవచ్చును.

1. "అన్యజనులకు నిన్ను బయలుపరచుటకు వెలుగుగాను" అను ప్రకటనను ఎవరు చేసినారు?
2. యేసు ఒక దృశ్యమును తెలియపరచినాడు దానిలో యూదులు దుఃఖిస్తూ ఉండిరి. "ప్రభువా రక్షణ పొందువారు కొద్దిమందేనా?" అను ప్రశ్నకు జవాబది. యూదులు ఎందుకు దుఃఖించుచున్నారు?
3. "నీతిమంతుల పునరుత్థానమందు" బహుమానము ఎలా పొందగలరో కొందరు పరిసయ్యులు అర్థము చేసుకొనునట్లు సహాయపడుటకు యేసు లూకా 14వ అధ్యాయములో ప్రయత్నించినాడు. కొందరు ఉత్సాహబరితులై "దేవుని రాజ్యములో భోజనము చేయువాడు ధన్యుడని" చెప్పారు. దానికి యేసు స్పందిస్తూ విందు సిద్ధపరచిన ఒక వ్యక్తిని గూర్చిన ఉపమానము చెప్పినాడు. దయచేసి ఈ ఉపమానమును చదివి, కొద్ది కొద్ది విరామములలో కొన్ని గుంపుల ప్రజలను ఆహ్వానించుటను గమనించండి, ఆ మూడు గుంపులలో అన్యులు కూడ "దేవుని రాజ్యములో భోజనము చేయుట"కు ఆహ్వానింపబడినట్లు ఏ గుంపు సూచించబడవచ్చును?
4. యూదా నాయకులతో కలిసి ఉన్న మరొక సందర్భములో రాజ్యము వారి యొద్ద నుండి తీసివేయబడి దాని ఫలమిచ్చు వారికి ఇవ్వబడుతుందని యేసు స్పష్టముగా వారితో చెప్పినాడు. దేవుని రాజ్యమును ఎవరికిచ్చుటకు ఆయన ప్రణాళిక కలిగి ఉన్నాడు?

బి. ఆయన అన్యజనులకు వెలుగు అను సీమోను మరియు యెషయా ప్రవచనము లను యేసు నెరవేరుస్తున్నాడు.

1. దయచేసి, అపొ. కార్య.15:1,5; 21:20,21 చదవండి. ఈ లేఖనములలోని సమాచారము నుండి సంఘమునకు, సువార్తికులకు ఉన్న సమస్యలను వివరించండి.
2. ఈ సమస్యను సరిచేయుటకు అంతియకయలోని సంఘము ఎవరిని నియ మించినది? వారు ఎవరి యొద్దకు వెళ్ళినారు?
3. అపొస్తలుల కార్యములలో ఈ విషయములో వివిధ సంఘముల యొక్క పనిని గూర్చి మనమేమి అర్థము చేసుకొంటాము? (వారు బోధకుల కూడికఅని ఎందుకు పిలువలేదు?)
4. విశ్వాసుల సహవాసములోనికి అన్యులను అంగీకరించినట్లు దేవుడెలా చూపిం చినాడు?
5. అపొస్తలులు, పెద్దల సభలో పేతురు మరి రెండు విషయాలను చెప్పి యున్నాడు. అవేమిటి?
6. ఈ సభకు ముందు పౌలు బర్నబాల అనుభవాలను వివరించండి.
7. కొర్నేలీ ఇంటి వారి మార్పు నుండి యెరూషలేములో ఈ సభవరకు సుమారు ఎంత కాలము గడచి ఉంటుంది?
8. పాత నిబంధన ప్రవక్తలతో పేతురు ప్రసంగమును మరియు పౌలు బర్నబాల రిపోర్టును సమాధానపరచుటకు ఎవరు మాట్లాడారు? సాధ్యమైన పరిష్కా రముగా అతని సలహా ఏమిటి?

సి. ఈ సభకు సంఘమంతా కూడివచ్చినదని లూకా చెప్పినప్పుడు, స్త్రీలు కూడ కలిసి ఉన్నారని నీవనుకొంటున్నావా? 12 వచనం, 22వచనం చూడండి. పౌలు బర్నబాతో యూదా సీలలను పంపుటకు స్త్రీలు కూడ వారి సమ్మతి తెలిపారని నీవనుకొంటున్నావా? లింగమును గూర్చి ప్రస్తుత లోకరాజ్యపు ఆలోచన వెలుగులో ఇవి ఆలో చించవలసిన ప్రశ్నలు.

డి. లూకా సువార్త యొక్క మన దృక్పథమునందు యూదులకన్నా ఇతర ప్రజలను గూర్చి యేసు మనస్సులో ఏదో ఉందని మనమర్థం చేసికొనవచ్చును. ఇది ఏమై ఉంటుందో సువార్తల నుండి మనము కచ్చితముగా నిర్ణయించలేము. అపొస్తలుల కార్యములలో ఏమి జరిగినదో చూచుట ద్వారా ఆయన మనస్సులో ఉన్న దానిని గూర్చి మనము మరెక్కువగా తెలిసికొన వచ్చును. ఈ సభలో మాట్లాడిన దానిని వినుట ద్వారా, పౌలుపేతురు బోధించిన ప్రసంగముల ద్వారా మనము చాలా వివరాలు తెలిసికొన్నాము. అయినప్పటికి, "అన్యులకు విశ్వాస ద్వారము" తెరువబడినందున, అది చరిత్రలో దేవుని గొప్ప క్లిష్టమైన కదలికయై యున్నది కాబట్టి మనం పత్రికలు చదువవలసిన అవసరం ఉన్నది. యూదులు మరియు అన్యుల మనస్సులు, హృదయములను మార్చవలసిన అవసర ముండుటను బట్టి అది క్లిష్టమైనది. ఈ క్లిష్ట సమస్య బాల్య సంఘములలో ప్రథమంగా చాలా స్పష్టమయినది. ఈ క్లిష్ట సమస్యను తగ్గించుటకు పౌలు ప్రత్యక్ష ఉద్దేశముతో అనేక పత్రికలు వ్రాశాడు. మీ సొంత అవగాహన కొరకు లేక తరగతి చర్చకొరకు పై విషయాలు మనస్సులో ఉంచుకొని దయచేసి మూడవ వరుసలోని లేఖనములను చదవండి.